
# ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి రద్దు

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈనెల 3 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం నల్గొండ జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 3 ఫిబ్రవరి 2025 www.prajajyothinews.com పేజీలు :04






- నల్లగొండ కలెక్టరేట్ లో పూర్తయిన ఏర్పాట్లు
- నామినేషన్ వేసేందుకు లోనికి మూడు కార్లు, ఐదుగురికే అనుమతి
- మరింత పెరగనున్న ఓటర్ల సంఖ్య
- శని, ఆదివారాలు మినహా మిగతా రోజులలో నామినేషన్ల స్వీకరణ
- ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశం



# నేటి నుంచి ఎమ్మెల్సీ..

# నామినేషన ఘట్టం



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి సోమవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించిన నోటిఫికేషన్ అధికారికంగా 3వ తేదీన వెలువడ నుంది. ఈ ఎన్నికలకు సంబంధించి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలలోని 12 జిల్లాలు, 191 మండలాలు ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలోకి రానుండగా పోటీ చేసే వారు నల్లగొండ కలెక్టరేట్ లో నామినేషన్లను సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. కలెక్టరేట్ ఆవరణలో జిల్లా ఉన్నతాధికారులు, సిబ్బంది సేవలను ఇందు కోసం వినియోగించనున్నారు. నామినేషన్ పత్రాలతోపాటు ఇతర సూచనలందించేందుకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నారు. నామినేషన్ల కోసం హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు.


వివరాలు 5లో..





## కేఎంఆర్ సురక్ష ఆసుపత్రి ప్రారంభించిన శాసన మండలి సభ్యులు గుత్త సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి


**భువనగిరి,ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం లోని స్థానిక,ఏరియా ఆసుపత్రి వద్ద నూతనంగా నెలకొల్పబడినకే,ఎం,ఆర్ ఆసుపత్రి ని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి ప్రారంభించారు . ఈసందర్భంగా వారు,మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి లో భువనగిరి పట్టణం లో ఆసుపత్రి నెలకొల్పి అతి తక్కువ ఫీజు లకు పేద ప్రజలకు,మెరుగైన



## బ్రహ్మోత్సవాలకు 900 మందితో పటిష్ఠ భద్రతా

- ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు
- ప్రత్యేక సీసీ కెమెరాలు, బృందాల ఏర్పాటు
- దొంగల నుండి భక్తులు జాగ్రత్తగా ఉండాలి
- ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన పోలీస్ కంట్రోల్ రూమ్, డయల్ 100 కు సమాచారం ఇవండి
- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్


10లో..

# త్వరలో జడ్పీఎంపీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## జడ్పీఎంపీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్ రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** మార్చి మొదటి వారంలో సూర్యాపేటలో జరిగే జడ్పీఎంపీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని ఆ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గుంటకండ్ల దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో జిల్లా పరిషత్ మల్టీపర్పస్ హైస్కూల్ లో 12వ తరగతి చివరి బ్యాచ్ వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల సంఘం నూతన కార్యవర్గ సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో నిర్వహించనున్న పూర్వ విద్యార్థుల ద్వితీయ ఆత్మీయ సమ్మేళనంలోవివిధ ప్రాంతాలలో ఉన్న నాటి విద్యార్థులందరూ తమ వివరాలను వాట్సప్ ద్వారా పంపించాలని కోరారు. అనంతరం కార్యదర్శి తాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ 2018లో తొలి ఆత్మీయ సమ్మేళనం అందరి సహకారంతో నిర్వహించినట్లు చెప్పారు. అదే స్ఫూర్తితో వచ్చే మార్చి నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ రిజిస్ట్రార్,సంఘ కన్వీనర్ ప్రొఫెసర్ వేణుధర్ మాట్లాడుతూ పలువురు సీనియర్ పూర్వ విద్యార్థులు,గురువులు,వివిధ రంగాల్లో కృషి చేసి ప్రముఖ పదవులు నిర్వహించిన,నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థులందరినీ సన్మానించనున్నట్లు తెలిపారు. గత సంవత్సరం ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ,అధ్యాపక,విద్యార్థులకు సత్కరించి ప్రోత్సహించినట్లు తెలిపారు. ఇంటర్ బోర్డు రిటైర్డ్ ఆఫీసర్,ఫిలిం సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు చిలువేరు రఘురాం మాట్లాడుతూ సంఘ సలహాదారులుగా పూర్వ విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర మీడియా చైర్మన్ శ్రీనివాసరెడ్డి,అఖిల భారత లాయర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అంగీకరించి నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపినట్లు చెప్పారు. తమ సంఘం రిజిస్ట్రేషన్ పూర్తయిందని,సమ్మేళనాన్ని ఒక పండుగ జరుపుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాలను కొరకు సంఘం కార్యదర్శి తాటి చంద్రశేఖర్,ప్రొఫెసర్ వేణుధర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చని అన్నారు. మరిన్ని వివరాలు సెల్ నెంబర్స్ 9394549074,9290518520 సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు రుద్రంగి సత్యనారాయణ,కోశాధికారి బహురోజు రాఘవాచారి,డాక్టర్ హేమాంబర్ పాల్గొన్నారు

# ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ సాధనే మా లక్ష్యం**

**- జాతి బిడ్డలుగా జాతి కోసం యుద్ధానికి మేం సిద్ధం**

**- టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ మా లక్ష్యం అని జాతి కోసం జాతి బిడ్డలుగా యుద్ధానికి మేము సిద్ధమని టిఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ అన్నారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం ఈ నెల 7న నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమ విజయవంతానికై టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రావణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పాడని అన్నారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయాలని శాంతియుతంగా ఈనెల 7న నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనకు టిఎంఆర్పిఎస్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. ప్రతి మాదిగ సంఘాలకు అతీతంగా మనస్పర్థలను పక్కకు పెట్టి జాతి అభివృద్ధి కోసం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం ఈనెల 7న నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జాతి కోసం జాతి బిడ్డలుగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు మేము యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రతి మాదిగ ఈనెల 7న హైదరాబాద్కు సంకకు డప్పుతో లక్షలాదిగా కదలి రావాలన్నారు. టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగడుపుల సూరయ్య మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధనకై నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి ప్రతి మాదిగ కదలి రావాలన్నారు. మాదిగ ఉద్యోగులు ఏ స్థాయిలో ఉన్న ప్రతి ఉద్యోగి సెలవు పెట్టి సంకకు డప్పుతో హైదరాబాదుకు తరలివచ్చి మాదిగల సత్తా చాటాలన్నారు. మాదిగలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని ఫిబ్రవరి 7 లోపు నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్, పట్టణ అధ్యక్షులు పిడమర్తి మధు మాదిగ,ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మీసాల శివరామకృష్ణ మాదిగ,చివ్వెంల చివేముల మండల అధ్యక్షులు యడవల్లి రాము,ఆత్మకూర్ ఎస్ మండల అధ్యక్షులు బొల్లె అశోక్,మండల ఉపాధ్యక్షులు సూరారపు నాగయ్య, పెన్ పహాడ్ మండల ప్రధాన కార్యదర్శి కొండేటి సందీప్,బచ్చలకూరి రఘు,నకిరేకంటి వినోద్ మాదిగలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు అనుకూల బడ్జెట్...

**- బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసిన ప్రజా సంఘాలు**

**- నిరసన, రాస్తారోకో కార్యక్రమాలు**




**నాంపల్లి, ఫిబ్రవరి,02(ప్రజా జ్యోతి):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంట్ లో ప్రవేశ ప్రవేశపెట్టిన రూ. 50,65,345 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు,ప్రజాసంఘాల, ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను ధ్వంసం చేసి,నిరాశ,రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపారని విమర్శించారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద సంవత్సరానికి రెండు కోట్ల ఇండ్లను నిర్మిస్తామని చెప్పిన ప్రభుత్వం బడ్జెట్లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించలేదని విమర్శించారు. నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి కోరే లలిత, సిఐటియు మండల నాయకులు పల్లేటి హరికృష్ణ, ఎదుళ్ళ సునీత, సంజీవ, లక్ష్మయ్య, బిక్షమయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నతమైనది భారత రాజ్యాంగం

**- సామాజికవేత్తలు డాక్టర్ రాజు, కస్తూరి ప్రభాకర్.**






**మిర్యాలగూడ,ఫిబ్రవరి 01,( ప్రజాజ్యోతి ):** ప్రపంచ దేశాల రాజ్యాంగాలన్నింటి కంటే భారత రాజ్యాంగం మహోన్నతమైనదని ప్రతి పౌరుడు భారతరాజ్యాంగం గురించి తెలుసుకొని బాధ్యతగా నడుచుకోవాల్సిన అవసరం ఉందని సామాజికవేత్తలు డాక్టర్ రాజు,కస్తూరి ప్రభాకర్ అన్నారు. శనివారం మిర్యాలగూడలోని స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'భారత రాజ్యాంగం – శాస్త్ర దృక్పథం' అనే అంశంపై జన విజ్ఞాన వేదిక నిర్వహించిన సెమినార్లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగావారు మాట్లాడు తూ భారత రాజ్యాంగంలోని 51 ఏ(హెచ్) అనే ఆర్టికల్లోశాస్త్రీయ దృక్పథంపై స్పష్టముగా పేర్కొన బడిందని ముఖ్యంగా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పట్ల అవగాహన పెంచుకొని భవిష్యత్తులో భారతదేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకపోవాలని అన్నారు. సైన్స్అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. కొండల్ రెడ్డి మ్యాజిక్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు సైన్స్ పై అవగాహన కల్పించారు, భారత రాజ్యాంగ పీఠికను విద్యార్థుల చేత చదివించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ భీమార్జున్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

**జీనియస్ విద్యాసంస్థల అధినేత డా,బొజ్జ సూర్యనారాయణ రెడ్డి**



**భువనగిరి,ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి)** భువనగిరి,పట్టణం లోని జీనియస్ పాఠశాలలో 10వ తరగతి,విద్యార్థుల వీడ్కోలు సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న,జాగృతి విద్యాసంస్థల అధినేత, డా,బొజ్జ సూర్యనారాయణ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి ఫలితాలను సాధించి, పాఠశాల కు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొనిరావాలని అన్నారు. అలాగే కరెస్పాండంట్ పడాల,శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమ శిక్షణకు మారు పేరైనా జీనియస్ పాఠశాలవిద్యార్థులు 10వ,తరగతి ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ స్వర్ణలత,ఏ ఓ రవి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లబల్లి ఎమ్మార్పీస్ గ్రామ కమిటీ ఎన్నిక.



**నడిగూడెం, ఫిబ్రవరిజ్యో2 ,ప్రజా జ్యోతి:** మండలంలోని తెల్లబల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ తెలిపారు. సోమవారం ఆదివారం తెల్లబల్లిలో జరిగిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం అనంతరం గ్రామ కమిటీని ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా చేకూరి కృష్ణ , ఉపాధ్యక్షులుగా స్వామి,పులి రాజ్,ప్రధాన కార్యదర్శిగా కాంతారావు, కార్యదర్శిగా బాబు, కోశాధికారిగా ఆనందరావు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోష,ఎమ్మెస్ఎఫ్ కో–కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**నడిగూడెం, ఫిబ్రవరి 2 ,ప్రజా జ్యోతి:** మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన కొక్కిరేణి రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని కాగిత రామచంద్రపురం పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్ ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం మృతురాలి కుమారునికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొత్త ఉపేందర్, బత్తిని ఉపేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు..

# శీ కనకదుర్గ దేవాలయంలో జీవ ధ్వజ పూజలు






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నూతన వ్యవసాయ మార్కెట్లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో జీవద్వజ ప్రతిష్ట మహోత్సవాలు రెండవ రోజు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఇరువంటి వెంకటరమణ శర్మ,సత్యనారాయణ శర్మ,కిషోర్ శర్మ శిష్య బృందంతో గణపతి పూజ,పుణ్యాహ వాచనం,గోపూజ,అగ్నిప్రతిష్ట,వాస్తు హోమము,మూల మంత్ర అనుష్టానం,చండి పారాయణం,రుద్రహోమం,నిర్వహించారు. నూతన ద్వజం కు జలాధివాసం,ధాన్యదివాసం,షయ్యదివాసం నిర్వహించారు. అంతకు ముందు మహిళలు పెద్ద ఎత్తున అంబేద్కర్ నగర్ లోని రామాలయం నుండి కనకదుర్గ గుడి వరకు కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ఇల్లందుల చంద్రశేఖర్ శర్మ,ఆలయ అధ్యక్షులు ఉప్పల సత్యనారాయణ కార్యదర్శి మిర్యాల కొండలరావు కోశాధికారి ముప్పారపు బాబురావు,టీవీ సాగర్ ముప్పారపు నాగేశ్వరంరావు,బజ్జూరి శ్రీనివాస్,చల్లా సత్యనారాయణ,మాడుగుల నవీన్ కుమార్,పాలవరపు శ్రీనివాస్,ఇమ్మడి శెట్టి అయ్యప్ప,నోముల శ్రవణ్ కుమార్ వీరబోయిన వెంకటేశ్వర్లు కూతురు శ్రీనివాస్,పోశం వెంకటేశ్వర్లు మహేందర్,కక్కిరేణి చంద్రశేఖర్ కర్నాటి నాగేశ్వరరావు,బోనాల నాగరాజు,వెన్న సురేష్,శ్రీరంగం శ్రీనివాస్,మోషేట్టి. శ్రీనివాస్,గొట్టిముక్కుల రవికుమార్,బూడిద శ్రీశైలం,బజ్జూరి దయాకర్, పైడిమర్రి రమేష్,మొరిశెట్టి వెంకటేశ్వర్లు,కందిమల్ల సత్యనారాయణ,రంగినేని మాధవరావు,చల్ల వెంకన్న,కోమల్లపల్లి శ్రీనివాస్,ఈగ సంపత్,వనమా శ్రీనివాస్,బాంబుల శరత్ సింగ్,గజ్జి కృష్ణయ్య,మెంతబోయిన లింగరాజు,గుండా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సాక్షిగా కేంద్ర బడ్జెట్ పత్రాల దగ్ధం


**బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు**



**ఆలేరు, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** దేశ సంపదను బడా కార్పొరేట్లకు దోచి పెట్టే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేటు సంస్థలకు అనుకూలంగా ఉందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి ఆరోపిస్తూ కేంద్ర బడ్జెట్ ప్రతులను ఆలేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం ప్రతి ఎన్నికలలో ప్రజల ఓట్లు, అధికారం తప్ప ప్రజల బాగోగులు పట్టవని, రైతులు, కూలీలు, కార్మికులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, దేశ అభివృద్ధి ఏమాత్రం పట్టదని చెప్పడానికి ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ నిదర్శమని స్పష్టం చేశారు. ప్రజా, రైతు, కార్మిక, అన్ని వర్గాల ప్రజలకు వ్యతిరేకమైన కేంద్ర మోడీ ప్రభుత్వ బడ్జెట్ ను ప్రజలు నిరసించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా నాయకుడు తమ్మడి రమేష్, కుర్రి సత్యనారాయణ, వరిమడ్ల శ్రీనివాస్, ఇక్కిరి బీరయ్య, ఇక్కిరి సిద్ధులు, అంజయ్య తదితరులు ఉన్నారు.

# దివ్యాంగుడికి అండగా...! నర్సరీ కోసం మూడు లక్షల విత్తనాలు సేకరించిన పర్యావరణ ప్రేమికులు





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 01,( ప్రజాజ్యోతి ):** అతను రెండు చేతులు లేని దివ్యంగుడైన నిరుపేద గిరిజనుడు... అయినా ఆత్మస్థైర్యం కోల్పోకుండా.. స్వయం ప్రతిపత్తితో ఎదగాలని ఆకాంక్షించి నర్సరీ పెట్టుకున్నాడు... అతని గురించి తెలుసుకున్న పర్యావరణ ప్రేమికులు సందీప్ కుమార్ ఆధ్వర్యంలో మూడు లక్షల విత్తనాలు సేకరించి అందజేశారు. కాల్వపల్లి గ్రామనికి చెందిన ఇస్లావత్ కిషన్ నాయక్ దివ్యాంగుడు గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసుకున్నాడు. డానికి గాను 3 లక్షల విత్తనాలు కావాలని తెలియచేయగానే పర్యావరణ సామాజిక కార్యకర్త అవిరెండ్ల సందీప్ కుమార్ తన మిత్రులతో కలిసి స్వచ్ఛందంగా వెళ్లి, చింతా, పొగడ, ఉసిరి, సీతాఫలం విత్తనాలు సేకరించి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి సమీపంలో ఒక మొక్కను నాటాలని, వచ్చే వేసవిలో, స్లాబ్ ఇల్లు ఉన్నవాళ్లు, మిద్దె తోటలు, మొక్కల ను పెంచాలని దీనివలన పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కిషన్ నాయక్ తన రెండు చేతులు లేనప్పటికీ, నర్సరీ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవాలని, గత నాలుగు సంవత్సరాల నుంచి అతనికి పెన్షన్ రావడం లేదని ప్రభుత్వం తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ రూహిద్, కనక శ్రీను, కందికంటి. రాజశేఖర్, దైద పవన్. ఉబ్బపల్లి పవన్,ఇస్లావత్ శాంతి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలి

**- లక్షల డప్పులు వేల గొంతుల మహాసభకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలి**
**- సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి**
**- ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ**





**కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు, వేలగొంతుల మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో వర్గీకరణ సాధించుకొనుటకై మందకృష్ణ మాదిగ తలపెట్టిన మహాసభకు తమ మద్దతు తెలిపామని ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సంకనా డప్పు వేసుకొని హైదరాబాదులో జరగబోయే సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం మేరకు తక్షణమే ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఇన్చార్జి బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, జిల్లా నాయకులు పిడమర్తి బాబురావు, కందుకూరి నాగేశ్వరరావు, బల్లె పంగు స్వామి, కుడుముల చిన్న వెంకయ్య, సంజీవ్ రావు, కొత్తపల్లి శ్రీను, లింగారావు, కుడుముల కళ్యాణ్, పంది వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రావణ్,సోమపంగు శ్రీను, కర్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ది అవార్డ్ 1996 ట్రైలర్ విడుదల

**- సమాజానికి అవసరమైన చిత్రం “ ది అవార్డ్ 1996”**
**- చేనేత కళాకారులపై చిత్రం అభినందనీయం**
**- ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేసిన సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేష్ బాబు**






**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి)** దేశానికి రైతన్న ఎంత ముఖ్యమో.. దేహానికి నేతన్న అంతే ముఖ్యమని అలాంటి చేనేత రంగంలో ప్రతిభా వంతులైన కళాకారులు దళారుల చేతుల్లో ఎలా మోసపోతున్నారనే కథాంశంతో భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్ కుమార్ దర్శకత్వం వహించిన చిత్రం “ ది అవార్డ్ 1996”. పలు యదార్థ సంఘటనల ఆధారంగా మెగా మేజ్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై శ్రీకాంత్ సి సమర్పణలో చిరందాసు ధనుంజయ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సురేష్ ప్రొడక్షన్స్ అధినేత సురేష్ బాబు చేతుల మీదుగా ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం వీక్షించిన సురేష్ బాబు దర్శక నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులను అభినందించారు. సురేష్ బాబు మాట్లాడుతూ... ది అవార్డు 1996 ట్రైలర్ చాలా బాగుంది. మంచి హృదయంతో ఈ సినిమా తీశారు. చేనేత కళాకారులు, వారి సమస్యలను సమాజానికి చూపించాలనుకోవడం అభినందనీయం. సోషల్ రిలవెంట్ టాఫిక్ ఇది, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు. తమ మూవీ ట్రైలర్ ను సురేష్ బాబు విడుదల చేయడం పట్ల నిర్మాత ధనుంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో శివరామ్ రెడ్డి, సాయి చందన జంటగా నటించగా బన్నీ అభిరన్ కీలక పాత్ర పోషించారు. ప్రశాంత్ మార్క్ సంగీతాన్ని అందించగా లింగా గౌడ్ సినిమాటోగ్రాఫర్ గా పనిచేశారు. రాజ్ చెన్నూరి, పవన్ ఎడిటింగ్ చేశారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ కరపత్రల ఆవిష్కరణ

### - కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సిపిఐ ఎం.ఎల్, ఐఎఫ్టియు నాయకులు

**ఆలేరు, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తియస్సు ఆదివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో చలో హైదరాబాద్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు పిచ్చి 14 నెలలు గడుసున ఇప్పటివరకు అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు మామిడాల బాల



మల్లేష్, పైసా రామదాస్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మామిడాల ప్రవీణ్, నాయకులు మామిడాల మహేష్, మధు, పి వై ఎల్ నాయకులు కోలా క్రాంతి, వడ్లకొండ నవీన్, యాదగిరి తదితరులు ఉన్నారు.

# కేఎం ఆర్ సురక్ష ఆసుపత్రి ప్రారంభించిన శాసన మండలి సభ్యులు గుత్త సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి,ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం లోని స్థానిక,ఏరియా ఆసుపత్రి వద్ద నూతనంగా నెలకొల్పబడినకే,ఎం,ఆర్ ఆసుపత్రి ని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు,మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి లో భువనగిరి పట్టణం లో ఆసుపత్రి నెలకొల్పి అతి తక్కువ ఫీజు లకు పేద ప్రజలకు,మెరుగైన వైద్యం అందించడం చాలా సంతోషకరమణి అన్నారు అలాగే వ్యాపారం లాగా ఆలోచించకుండా పేద ప్రజలను మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం కయితీ వెంకట్ రెడ్డి. మాట్లాడుతూ

చిన్న పిల్లలకు కార్పొరేట్ స్థాయి లో అత్యాధునిక టెక్నాలజీ తో అతి తక్కువ ఖర్చులతో సరైన వైద్యం అందిస్తామని ఏ ఆసుపత్రి అందించలేని సేవలను మేము మా ఆసుపత్రి ద్వారా అందజేస్తామని అన్నారు. అలాగే రాత్రి పూట కూడ,ఎమర్జెన్సీ సేవలు అందించడానికి సిద్ధం గా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా,ఆర్చిత రెడ్డి. డా,పి. మేఘశ్రీ కయితీ మణికాంత్ రెడ్డి అవైస్ చిస్తీ. గొంగిడి మహేందర్ రెడ్డి ఎనబోయినాఆంజ నేయులు చింతల,క్రిష్టయ్య,పోతంశెట్టి వెంకటే శ్వర్లు. కూర వెంకటేష్. కైరంకొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి పుట్టినరోజు వేడుకలు

### - పార్టీ శ్రేణుల సమక్షంలో కేక్ కటింగ్
### - బుర్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ



**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)** నల్లగొండ పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాప్ కార్యాలయంలో ఆదివారం నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, శ్రేయోభిలాషుల మధ్య బుర్రి శ్రీనివాస్ రెడ్డి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, తో పాటు మాజీ కౌన్సిలర్లు, మాజీ జెడ్పిటిసిలు,ఎంపీపీలు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలంతా బుర్రికి పూలబొకేలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు ఆధ్వర్యంలో గజమాలతో బుర్రిని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆయన నివాసం వద్ద కూడా పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, బంధువులు కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెల్పి సన్మానించారు. బుర్రి శ్రీనివాస్ రెడ్డికి కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున తరలి రావడంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంతో పాటు బుర్రి శ్రీనివాస్ రెడ్డి నివాసం సందడిగా మారింది.



# బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిన బి.జే.పి.

### యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్...

**నడిగూడెం ,ఫిబ్రవరి 2, ప్రజా జ్యోతి:** ఎనిమిది మంది ఎంపీలు,ఇద్దరు కేంద్రమంత్రులు ఉండి బడ్జెట్ కేటాయింపులో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్ గౌడ్ అన్నారు. పలు ప్రాజెక్టులు,పథకాలకు నిధులివ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి వినతిపత్రం ఇచ్చినప్పటికీ బడ్జెట్?లో కేంద్రం తెలంగాణకు మొండిచేయి చూపిందన్నారు. కేటాయింపులపై రాష్ట్ర ఆర్థికశాఖ కేంద్రానికి విడిగా వివరాలను పంపింది. అయినా ప్రధాన ప్రాజెక్టులకు నిధులేవీ పెద్దగా రాలేదని, గత మూడేళ్లుగా కేంద్రం నుంచి గ్రాంట్ల పద్దు కింద పూర్తిస్థాయిలో నిధులు నిధుల కేటాయించకుండా తెలంగాణ పై కక్ష సాధింపు చర్యలు చేపట్టిందన్నారు.



# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

### - బియ్యం అందజేస్తున్న పద్మశాలి కి చేయూత సభ్యులు



**ఆలేరు, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆలేరు పట్టణానికి చెందిన నరాల శోభ కుటుంబ సభ్యులను పద్మశాలికి చేయూత సభ్యులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆదివారం నారాల శోభ కుటుంబ సభ్యులను కలుసుకున్న చేయూత సభ్యులు వారికి తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి, డాక్టర్ సి. హెచ్ వెంకటయ్య, చిక్క శ్రావణ్ కుమార్, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు, మెరుగు శ్రీధర్, గట్టు రాజు తదితరులు ఉన్నారు.

# టు వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పందిరి రాంబాబు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 02, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణ టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పందిరి రాంబాబు మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలో ఏర్పాటు చేసిన నూతన కమిటీ ఎన్నికలో ఆయనతోపాటు ప్రదాన కార్యదర్శిగా జానకి రామ్, కోశాధికారి గా గోగు శ్రీనివాస్,గౌరవ సలహాదారు గా చున్ను, వెంకన్న ,ఉపాధ్యక్షులు గా సతీష్ రెడ్డి, ప్రశాంత్, క్రిష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి గా కిషన్ కార్యదర్శులుగా షేక్ జాని, రవి, షేక్ బషీర్, నాగయ్య , సుధాకర్, నాగార్జున కమిటీ సభ్యులు గా నాగాచారి, జనార్ధన్, పాండు, నరహరి, మనోజ్, కళ్యాణ్, మహేష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో పవర్ జోన్ బ్యాటరీ డిస్ట్రిబ్యూటర్ రామకృష్ణ మెకానిక్ లకు ఐడెంటిటీ కార్డులు,టీ షర్ట్ లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టూ టౌన్ ఎస్సై రాంబాబు నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగానూతన అద్యక్షుడు పందిరి రాంబాబు మాట్లాడుతూ మెకానిక్ లందరూ ఐకమత్యంగా ఉండాలని యూనియన్ అభివృద్ధి కి తోడ్పడాలని అన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలవాలన్నారు.

# కొలనుపాక వాగుపై రైలింగ్ ఏర్పాటు చేయాలి

### - విలేకరులతో మాట్లాడుతున్న రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు




**ఆలేరు, ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి):** ఆలేరు మండలం కొలనుపాక గ్రామ సమీపంలో ఉన్న పెద్ద వాగు పై తక్షణమే రైలింగ్ నిర్మాణం చేపట్టాలని రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల అత్యవసర సమావేశంలో కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం మాట్లాడుతూ ఆలేరు, కొలనుపాక గ్రామ మధ్యల గల వాగు పై గత వారం రోజులుగా వస్తున్న నీటి ప్రవాహంతో పలువురు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, గొలుసు కట్టు ద్వారా ఆలేరు, గుండాల మండలంలోని పలు చెరువులను గోదావరి ఎత్తిపోతల ద్వారా నీరు నింపుతున్న సందర్భంగా పెద్ద వాగు ద్వారా వస్తున్న నీటి ప్రవాహంతో గత నాలుగు రోజుల వ్యవధిలో ముగ్గురు వాహనదారులు నీటి ఉధృతి కొట్టుకొని పోయి వాగులపడి గాయాలతో ఆసుపత్రి పాలవుతున్నారని, ఈ విషయంలో ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తక్షణమే పెద్దవాగు పై రైలింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని, పెద్దబాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు తాత్కాలికంగా రైలింగ్ నిర్మాణం చేపట్టి వాహనదారులను రక్షించాలని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

### -అందజేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి



**రామన్నపేట ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**రామన్నపేట మండల పరిధిలోని నీర్నెముల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చిప్పలపల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి రాములమ్మ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజివి, గ్రామ అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్, చిప్పలపల్లి కుమార్, నోముల విష్ణు, నోముల కృష్ణ, నోముల నర్సింహా,ముత్యాల శివ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

### నరసయ్య కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న నాయకులు



**ఆలేరు, ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** ఇటీవల అనారోగ్యంతో ఆలేరు మండలం సాయి గూడెం గ్రామానికి చెందిన బొడ్డు నరసయ్య కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల మాస రమేష్ పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేపట్టిన సేవా కార్యక్రమాల పూర్తిగా భయ్యా నాగేందర్ సహకారంతో వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గజ్జల శేఖర్, జాయింట్ సెక్రెటరీ నల్ల మాస కృష్ణ, గంగాధరి ఉపేందర్, దంతూరి వెంకటేష్, గ్యార సంపత్, శ్రీరామోజు రమేష్, గోవిందు, మల్లేష్, భీమ గాని సాయిరాం తదితరులున్నారు.

## శాసనమండలి చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గుత్తా జన్మదిన వేడుకలు



**నల్గొండ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్స్ కి అల్పాహారం పంపిణి చేశారు. ఆ తరువాత నల్గొండ గుత్తా క్యాంపు కార్యాలయంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తా సుఖేందర్ రెడ్డి ఆత్మీయ అభిమానులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు దుబ్బ అశోక్ సుందర్,ముత్తి నేని శ్యామ్ సుందర్, వెంకటేశ్వర్ రావ్, గోపాల్ రెడ్డి, మునాసు వెంకన్న, పెరిక ఉమా మహేశ్వర్,హరికృష్ణ, చిలక రాజు శ్రీనివాస్,మోష, గుండె రవి, మల్లయ్య, మైనారిటీ లీడర్ హన్ను, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు వెంకట్ రెడ్డి,టీ ఎన్ జీవోస్ జిల్లా అధ్యక్షులు మురళి, ఇతర కార్యవర్గ సభ్యులు,టీ ఎన్ జి ఓస్ మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర మూర్తి,వార్డెన్స్ సంఘం మాజీ అధ్యక్షులు ఇంద్ర సేన రెడ్డి,దశరథ రెడ్డి, మారం గోపాల్ రెడ్డి, ఏపీ ఎస్ అమరేందర్, పి ఏ రాం ప్రసాద్ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్భహించారు.

# పోత్నక్ రోజా కు నివాళులర్పించిన పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మంత్రి,పొన్నం ప్రభాకర్ గౌడ్



**భువనగిరి,ఫిబ్రవరి 2 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ సతీమణి,పోత్నక్ రోజా చిత్రపటానికి నివాళి శాంతి భోజనాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్,ఎం. ఎల్ సిబొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మరియు రాష్ట్ర రవాణా,మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులుపొన్నం ప్రభాకర్ గౌడ్,తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిసిసిబి,మాజీ చైర్మన్,గొంగిడి మహేందర్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు,అండం సంజీవరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి పి ఆర్ ఓ,బోరెడ్డి అయోధ్య రెడ్డి,మాజీ శాసనసభ్యులు,పైల్ల శేఖర్ రెడ్డి,చౌటుప్పల్ ఏసిపి శ్రీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి,బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్,జిల్లా బిసి,సంక్షేమ శాఖ అధికారి పి,యాదయ్య మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ గడ్డం విజయ భార్గవ్, తదితరులు పాల్గొని పోత్నక్ రోజా చిత్రపటానికి నివాళుల ర్పించి అనంతరం శాంతి, భోజనాల కార్యక్ర మంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ ని పరామర్శించి కుటుంబ యోగక్షేమాలడిగి భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల సంఘాల బంధుమిత్రులు బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి,అవేస్ మాజీ చైర్మన్ జడల,అమరేందర్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,డి రాములు సిపిఎం రాష్ట్ర నాయకులు కల్లూరి మల్లేశం,బట్టుపల్లి అనురాధ మాయ కృష్ణ,సిపిఐ నాయకులు ఎండి ఇమ్రాన్ ఏశాల అశోక్,ఉప్పల ఉదయ్, దళిత సంఘం నాయకులు బట్టు రామచంద్రయ్య శివలింగం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇటుకల దేవేందర్ దర్గాయి హరి ప్రసాద్,కొల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ





### -క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న యాదాద్రి కలెక్టర్

**భువనగిరి,ఫిబ్రవరి 2(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో 2025 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ హనుమంతరావుక్యాలెండర్లనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచేవారు ఉద్యోగస్తు లన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ భువనగిరి జిల్లా ఉద్యోగస్తులు మంచి గుర్తింపు తెచ్చుకో వాలని కోరారు. ఈ కార్య క్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి జగన్ కుమార్,తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి,జిల్లా అధ్యక్షుడు ఎండీ లాయక్ అలీ,ప్రధాన కార్యదర్శి అజయ్,హుస్సేన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జమాల్ షరీఫ్,ఫరాతుల్లా బియబాని ముజఫర్,అలీ బాబా మిస్బావుద్దిన్,ఎండీ అఫ్రోజ్ ఖయ్యూం,జాఫర్,సలీం సలీంపాషా,అక్బర్,రఫీ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**హాలియా,ఫిబ్రవరి02(ప్రజా జ్యోతి) :** ఉపాధ్యాయులు తమకు నేర్పిన విద్య బుద్ధులతోనే నేడు సమాజంలో గౌరవ ప్రదంగా జీవిస్తున్నామని హాలియా పట్టణంలోని పూర్వ నలంద ఉన్నత పాఠశాల 2001-2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ బుద్ధ విహార్ లో 23 సంవత్సరాల తరువాత ఒకే చోట కలుసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుని గత అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులంతా హాజరయ్యారు. తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎవరు ఎలాంటి హోదాలో ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డారు వారి గురువులను ఒక్కొక్కరు చెప్పుకుంటూ విలవించాచారు. దాదాపుగా రెండు దశాబ్దాల తర్వాత ఒకరిని ఒకరు పలకరించుకుంటూ ఒకసారిగా తమ ఉపాధ్యాయులను చూడడంతో భావోద్వేగానికి గురయ్యారు. తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులంతా జీవితంలో స్థిరపడడంతో పూర్వ ఉపాధ్యాయులంతా ఆనందం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జలంధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,రామ్



మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి,రామకృష్ణారెడ్డి, చలమల వెంకటరెడ్డి,పి ఈ టి రాంబాబు,అలనాటి విద్యార్థులు మహమ్మద్ ముబీన్,వేషాల ప్రదీప్, ఆర్ సౌమ్య,ఎం శ్రీకాంత్ పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఐక్యవేదిక జిల్లా కమిటీ లో కోదాడ వాసుల నియామకం

### జిల్లా ప్రచార కార్యదర్శిగా గొర్రె రాజేష్

**కోదాడ టోన్, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** తెలంగాణ పద్మశాలి చేనేత ఐక్యవేదిక జిల్లా కమిటీలో కోదాడ వాసులు నియామకం అయ్యారు. పద్మశాలి సేవా సంఘానికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరా మోహన్ చేతుల మీదగా కోదాడ కు చెందిన గొర్రె రాజేష్ సూర్యాపేట జిల్లా ప్రచార కార్యదర్శిగా, పిచుకల కోటయ్య జిల్లా సహాయ కార్యదర్శిగా,నక్క చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులుగా నియామకం పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలో నియామకమైన వారిని పద్మశాలి సేవా సంఘం నాయకులు గోలి నాగరాజు, సంగిశెట్టి గోపాల్, చిట్టిప్రోలు గిరిప్రసాద్, గొర్రె సత్యనారాయణ లు అభినందించారు.




# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి :ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి న్యూస్) :** పేద ప్రజల అంధత్వ నివారణ కోసం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని శ్రీ వెంకటటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆవరణలో కుంభం ఫౌండేషన్,ఫీనిక్స్ ఫౌండేషన్ సోంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఈ ప్రాంత పేద ప్రజల అంధత్వ నివారణకు వైద్య శిబిరం నిర్వహించారని, ఈ శిబిరంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 900 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించి వారికి కావలిసిన మందులు ఉచితంగా అందజేశారు. 243 మందికి కంటి ఆపరేషన్ కు ఎంపిక చేసి వారిని ఫౌండేషన్ ఖర్చులతో ఆసుపత్రి బస్సులలో హైదరాబాద్ కు తరలించి ఉచితంగా ఆపరేషన్ లు చేయించి ఇంటివద్దకు పంపిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ ఛైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కుంభం ఫౌండేషన్ అధినేత్రి కీర్తి రెడ్డి,ఫీనిక్స్ ఫౌండేషన్ అధినేత అవినాష్, నాయకులు కుంభం శ్రీరామ్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, చిట్టెడి జనార్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి,తుమ్మల యూగందర్ రెడ్డి, చిలుగూరి సత్తిరెడ్డి, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య, కొండూరు సాయి, మైసోల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

**మోతె ఫిబ్రవరి 2( ప్రజా జ్యోతి ):** ఆదివారం మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణం లో గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు బొడ్డు సాలయ్య గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం గౌడ జన హక్కుల కోసం పోరాడుతున్నటువంటి గ్రామస్థాయి మండల స్థాయి జిల్లా స్థాయి గౌడన్న లకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఐకమత్యంతో న్యాయంగా మనకు రావాల్సిన వాటాను రాజ్యాంగబద్ధంగా పొందుటకు నిరంతరం గౌడ జన హక్కుల సమితి పోరాడుతూనే ఉంటుందని గౌడ సమాజం సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో బొడ్డు రామచంద్రయ్య గీత పనివారల జిల్లా కార్యవర్గ సభ్యులు , బొడ్డు సాలయ్య గౌడ్ గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, అయితబోయిన వెంకన్న గౌడ్ జిల్లా నాయకులు, జలగం ఆంజనేయులు గౌడ్ మాజీ వార్డు సభ్యులు , అయితబోయిన జగన్ గౌడ్ జిల్లా నాయకులు, బొడ్డు లింగయ్య గౌడ్, రాపర్తి కాటంరాజు గౌడ్, మాజీ గ్రామ శాఖ



అధ్యక్షులు కారింగుల శంకర్ గౌడ్, కారింగుల ఉమేష్ గౌడ్, అందం సతీష్ గౌడ్, అప్పల రాములు గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది

# ధ్వజస్తంభం పునః ప్రతిష్టాపన మహోత్సవం



**నాంపల్లి,ఫిబ్రవరి,02(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఉప్పరిగూడెంలో ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం ధ్వజస్తంభ పునః ప్రతిష్ట మ హోత్సవం వైభవంగా పూజారుల వేదమంత్రోచ్చారణల నడుమ ప్రతిష్టాపన కార్యక్రమాలు దిగ్విజయంగా జరిగాయి. అంతకు ముందు స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం స్వామివారికి కట్న కానుకలు సమర్పించి దేవుని ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, కర్నాటి విద్యాసాగర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, సీనియర్ మండల కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, మార్కండేయ దేవస్థానం కమిటీ చైర్మన్ కోట రఘునందన్, అలంపల్లి ఆనంద్,వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పంగ కొండయ్య, దోటి సత్తయ్య, పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , సంఘం గణేష్ ,సింగిల్ విండో సభ్యులు నాంపల్లి హనుమంత్, మాల్ మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు దోటి పరమేష్,గాదేపాక నాగరాజు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేల గొంతుల లక్షల డప్పుల గోడపత్రిక ఆవిష్కరణ


## - ఫిబ్రవరి 7న విజయవంతం చేయాలి

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి)** ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరుగు వేల గొంతుల లక్షల డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారీ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పేద్దల శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతాగల్ల దానయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కలగళ్ల కుమార్ మాదిగ కుక్క స్వామి మాదిగ మాజీ కౌన్సిలర్ పేద్దల చక్రపాణి మాదిగ చెరుకు వెంకటేశం మాదిగ ఎడ్ల లింగస్వామి మాదిగ జూలూరు మాజీ సర్పంచ్ యాకరి నర్సింగరావు మాదిగ శాపక బిక్షపతి మాదిగ సుధాకర్ మాదిగ మోటాపురం రవి మాదిగ వంగూరు స్వామి మాదిగ కుక్క బాల్ నరసింహ మాదిగ సిర్పాంగి మ హేష్ మాదిగ నల్ల మ హేందర్ తంగడపల్లి బిక్షపతి మాదిగ చుక్క జంగయ్య మాదిగ మీసాల నరసింహ మాదిగ పెద్దల నవీన్ మాదిగ పోతగాళ్ల మల్లేష్ మాదిగ పోతగల్ల శ్రీనివాస్ మాదిగ ఏర్పుల రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# బిఆరెస్ పార్టీతోనే రాష్టం పురోగతి

## - మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి)** రానున్న రోజుల్లో బిఆరెస్ పార్టీతోనే రాష్టం పురోగతి సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పిఏసీఎస్ చైర్మన్ కందల భూపాల్ రెడ్డి,వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ సమక్షంలో భూదాన్ పోచంపల్లి మండలంలోని భీమనపల్లి గ్రామనికి చెందిన సిలివేరు భూషన్ తిరిగి తన సొంత పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల బిఆరెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిలివేరు శేఖర్,కందల రగుమా రెడ్డి, బూర్గు కృష్ణ ,కలుకురి శ్రీకాంత్, పాండు,రాజు, వడ్డమోని వెంకటేష్, ఏనుగు వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

## - భారతీయ జనతా పార్టీ నూతన బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశం
## - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి



**చౌటుప్పల్ ఫిబ్రవరి 2 ( ప్రజా జ్యోతి )** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి బూత్ కమిటీ అధ్యక్షులకు పిలుపునిచ్చారుఆదివారం చౌటుప్పల్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో బీజేపీ చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండల శాఖల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగిడి మనోహర్ రెడ్డి ముఖ్యతిథిగా హాజరై నూతన ఎన్నికైన భూత్ కమిటీల అధ్యక్షులను,మాజీ మండల అధ్యక్షులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ కమిటీల అధ్యక్షులతో పాటు తాను కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం, గుజ్జుల సురేందర్ రెడ్డి,పాలకుర్ల జంగయ్య గౌడ్, గడ్డం నరసింహ, తిరుపతి రెడ్డి, శ్రీధర్ బాబు,చినుకుని మల్లేష్,గోషిక నీరజ, తడక సురేఖ, జి. జయశ్రీ, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన,బిజెపి మండల శాఖ అధ్యక్షుడు కరిమికొండ అశోక్ వనం ధనుంజయ్, కట్ట కృష్ణ,కడవెరి పాండు, కడారి ఐలయ్య, అల్మాసి పేట గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నల్గొండ, ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)** ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన క్యాలెండర్ ను ఆదివారం టి జేఏసీ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘం విద్యాభివృద్ధి బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తొంట సత్యనారాయణ, నల్లగొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆరెకంటి వెంక టయ్య, నూనె విష్ణు, కార్యవర్గ సభ్యులు, టీజేఏసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ప్రతులు దగ్ధం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 02 (ప్రజాజ్యోతి)**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి దుబ్బాక జగన్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మొత్తం పెట్టుబడి దారుల కనుసైగల్లో కేంద్ర బడ్జెట్ను ప్రవేశపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి పోన్నముని కృష్ణ నాయకులు అలి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫిజికల్ ఇన్స్ట్రక్టర్ కమాండెంట్ గా ప్రశంసా పత్రం అందుకుంటున్న లక్ష్యనాయక్

### - ఉత్తమ ఫిజికల్ ఇన్స్ట్రక్టర్ కమాండెన్స్ గా లక్ష్య నాయక్



**తిరుమలగిరి (సాగర్), ఫిబ్రవరి 01, (ప్రజాజ్యోతి):** తిరుమలగిరి (సాగర్) మండలంలోని జమ్మనకోట తండాకు చెందిన సిఆర్పిఎఫ్ ఫిజికల్ ఇన్స్ట్రక్టర్ రమావత్ లక్ష్య నాయక్ ఉత్తమ ఫిజికల్ ఇన్స్ట్రక్టర్ కమాండెంట్స్ గా శనివారం చెన్నై శిక్షణ కేంద్రంలో డి ఐ జి టి కమాండెంట్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్య నాయక్ మాట్లాడుతూ ఉత్తమ ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ లను శిక్షణ ఇవ్వడం చాలా గర్వంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో డిఐజిపి డిప్యూటీ కమాండెంట్, అసిస్టెంట్ కమాండెంట్, సహచర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు లో ఉచిత వైద్య శిబిరం శ్రీ సురక్ష హాస్పిటల్






**చిలుకూరు ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి):** చిలుకూరు మండల కేంద్రంలో శ్రీ సురక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో చిలుకూరు ఉన్నత పాఠశాలలో అదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 100 మంది పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి రూ. 10వేలు విలువ గల మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ గ్రామ సర్పంచ్. పాల్గొన్నారు. గ్రామంలో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని తెలిపారు. వేల రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం అందిస్తున్న శ్రీ సురక్ష హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సురక్ష హాస్పిటల్ డాక్టర్ టి విజయ్ కుమార్ మాట్లాడుతూ. పేదలకు అతి తక్కువలో వైద్యం అందించడం మా బాధ్యత అని తెలిపారు. శ్రీ సురక్ష హాస్పిటల్ నందు ప్రతివారం మంగళవారం, శుక్రవారం ఉచితంగా వైద్య అందించబతుందిని తెలిపారు. తదుపరి శ్రీ సురక్ష హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆసీమ్ మాట్లాడుతూ.. పేదలకు అతి తక్కువ ధరలో తక్కువ సమయం లో అందించడం మా బాధ్యత అని తెలిపారు... వైద్యాన్ని అందరూ చదివినయోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సురక్ష హాస్పిటల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు..

## స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి.

### -మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి



**మునగాల ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి): –** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి పార్టీ క్యాదర్కు దిశా నిర్దేశం చేశారు. ఆదివారం కనగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు గౌరవ జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి మరియు స్థానిక శాసనసభ్యులు పద్మావతి రెడ్డి గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలకు తెలిసేలా ప్రచారం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను మండలంలోని అన్ని గ్రామాలలో ఎగరవేయాలని, బిఆర్ఎస్ నాయకులు చేసే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని, గ్రామాల్లోని నాయకులు అందరూ సమన్వయంతో కష్టపడి పనిచేయాలని తెలిపారు.

## ప్రభుత్వ అధికారులు టార్గెట్ గా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారంటూ...! ఇరువురు విలేకరుల అరెస్ట్

### - వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు





**మిర్యాలగూడ, ఫిబ్రవరి 02, ( ప్రజాజ్యోతి ):** పత్రికల్లో కథనాలు రాస్తామంటూ మిర్యాలగూడ రూరల్ సిఐ సహా పలువురు అధికారులను బెదిరించిన క్రైం మిర్రర్ పత్రిక విలేకరులు తుప్పర రఘు, పేరబోయిన ఆంజనేయులు లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ప్రధాన నిందితుడు ఆనంద్ కుమార్ పరారీలో ఉన్నట్లు మిర్యాలగూడ డిఎస్పీకే రాజశేఖర్ రాజు తెలిపారు. సబ్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా డిజిటల్ పేపర్ ఐన క్రైమ్ మిర్రర్ లో వీర గాద అంటూ రూరల్ సిఐ కె. వీరబాబు గురించి నిరాధారమైన, అసత్య కథనాలు రాస్తూ వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన సిఐ తన స్నేహితుడి వద్ద గోడు వెళ్ళబోసుకోవడంతో సదరు స్నేహితుడు నిందితులను సంప్రదించగా ఐదు లక్షలు ఇస్తే వార్తలు రాయటం ఆపుతామంటూ డిమాండ్ చేశారన్నారు. చివరకు రెండు లక్షలకు ఒప్పందం చేసుకోగా గత నెల 24వ తారీఖున సిఐ మిత్రుడు ఆంజనేయులకు ఒకటి పాయింట్ పది లక్షలు అందజేసినట్లు తెలిపారు. అయినప్పటికీ తిరిగి ఇంకా ఎక్కువ డబ్బులు కావాలంటూ వేధింపులకు పాల్పడుతుండటంతో ఉన్నతాధికారులకు, మిర్యాలగూడ టూ టౌన్ లో ఫిర్యాదు చేయడంతో నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మీరు గతంలో కూడా పలువురు అధికారులను బెదిరించి నగదు వసూలు చేసినట్లు తెలిపారు. వీరి అరెస్టు తెలుసుకున్న సదరు అధికారుల్లో అటవీ శాఖ అధికారి ఫిర్యాదు చేయడంతో నాగార్జునసాగర్ లో, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మరో అధికారి ఫిర్యాదుతో నల్గొండ వన్ టౌన్ లో నిందితులపై కేసు నమోదు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ పి. నాగార్జున, సిబ్బంది ఉన్నారు.

## సూర్యాపేట జిల్లా కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్

### - నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపడమే చేనేత ఐక్య వేదిక లక్ష్యం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో 40లక్షల మంది జనాభా ఉన్న పద్మశాలిలకు ప్రభుత్వ పథకాలు అందించి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపడమేలక్ష్యంగా తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఏర్పడిందని చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి భవన్లో ఏర్పాటు చేసిన చేనేత ఐక్య వేదిక సూర్యాపేట జిల్లా కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో చేనేత ఆనవాళ్ళు నీర్వీర్యమవుతున్నాయని నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. చేనేతలు ఎదుర్కోంటున్న సమస్యలపై ఇటీవల ముఖ్యమంత్రి, మంత్రులను కలసి విన్నవించినట్లు తెలిపారు. నేతన్నలకు భీమా, చేనేతకు చేయూతను అందరికి అందించాలని జియో ట్యాగింగ్ విధానాన్ని ఎత్తి వేయాలన్నారు. చేనేత వృత్తిని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందని ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకొని చేనేతల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. అన్ని పోటీల్లో పాల్గొంటూ మనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకొని కులపరంగా, వృత్తి పరంగా ఎదుర్కోనే ప్రతి సమస్యపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం చేనేత ఐక్య వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిలువేరు నరసింహరావు, ప్రదాన కార్యదర్శిగా భీమనపల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా యెల్లె లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షులుగా జిల్లా సూర్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా ముశం రమేష్లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు, మట్టపల్లి అన్నదానసత్రం అధ్యక్షులు చిన్నం వీరమల్లు, గుర్రం మార్కెండేయ, కడారి భిక్షం, మేడం రామకృష్ణ, పోచం సునీత, గుజ్జ తార, చెన్నూరి విజయలక్ష్మి, బెల్ల రఘు, రాపోలు వెంకటేశ్వర్లు, కొంగర నారాయణ, రావిరాల శ్రీనివాస్, చిలువేరు భిక్షం, జిల్లా లక్ష్మీనారాయణ, చిలువేరు అంజయ్య,సంగిశెట్టి గోపాల్,వనం వసంత,చలమల్ల నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రతిభ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

### - విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె. సత్యంబాబు,కరస్పాండెంట్ కె. వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సుమంగలీ ఫంక్షన్ హాల్ లో ప్రతిభ జూనియర్ కళాశాల 16వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధించవచ్చునని అన్నారు. జీవితంలో ఏది సాధించాలన్న చదువుతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరి జీవితాన్ని మలుపుతిప్పే కళాశాల స్థాయి చదువును నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ప్రస్తుత సమాజంలో చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో స్థిరపడవచ్చునని చెప్పారు. తమ కళాశాల విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్ష ఫలితాలతో పాటు వివిధ ఎంట్రెన్స్ టెస్టులలో కూడా జాతీయ,రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో కళాశాల లెక్చరర్లు, సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు 900 మందితో పటిష్ఠ భద్రతా



**- ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు**

**- ప్రత్యేక సీసీ కెమెరాలు, బృందాల ఏర్పాటు**

**- దొంగల నుండి భక్తులు జాగ్రత్తగా ఉండాలి**

**- ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన పోలీస్ కంట్రోల్ రూమ్, డయల్ 100 కు సమాచారం ఇవండి**

**- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠ భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ నెల 9 వరకు జరగనున్న స్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల ఇబ్బందులు కలగకుండా 5 గురు డీఎస్పీ లు, 25 మంది సిఐలు, 93 మంది యస్ఐలు 186 మహిళా సిబ్బందితో కలిపి మొత్తం 900 మందితో పటిష్ఠ భద్రతా పరమైన ఏర్పాట్లు తీసుకున్నామని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు గుట్ట పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులరైజేషన్ చేస్తూ ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే వాహనదారులు రోడ్డు పక్కన వాహనాలు ఆపి భక్తులకు అసౌకర్యం కలిగించవద్దని, వాహనదారులు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలకు మాత్రమే పార్క్ చేసుకోవాలని కోరారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల కోసం క్యూ లైన్ లో వెళ్ళుటకు బారికెట్లు ఏర్పాట్లు చేసి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దొంగతనాలు జరగకుండా నివారించుటకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గుట్ట పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, చేసి కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులను అదునుగా తీసుకొని దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున భక్తులు తగు జాగ్రత్తలు పాటించాల్సిందిగా కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ గాని డయల్ 100 కి గాని సమాచారం అందించాలని అన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**మునగాల ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి): –** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, సిబ్బంది ని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, జీవో నెంబర్ 51 సవరించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం ఎల్. నాగార్జున అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ తెలంగాణ గ్రామపంచాయతీ సిబ్బంది లందరినీ పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51 ని సవరించి. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని పంచాయితీ సిబ్బంది నందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5 లక్షలు చెల్లించాలని ఇన్సూరెన్స్, ఈఎస్ఐ,పిఎఫ్, సౌకర్యం కల్పించాలని కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో ఎల్ నాగార్జున, ఎం ఎంకన్న, ఎం ముత్తయ్య, పరుశు రాములు, రాజు, సీతారాములు, సైదులు, నాగరాజు, వీరయ్య, రఘు, టీ ముత్తయ్య, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయి రెడ్డి సేవలు మరువలేనివి

**-మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**

**-యడవల్లి రంగశాయి రెడ్డికి నివాళులు..**



**నిడమనూరు,ఫిబ్రవరి02(ప్రజాజ్యోతి):** ఎడవెల్లి రంగశాయి రెడ్డి సేవలు మరువలేనివని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు రంగశాయి రెడ్డి ఇటివలే అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం తుమ్మడం గ్రామంలో ఎడవెల్లి రంగశాయి రెడ్డి నివాసంలో కుటుంబ సభ్యులు ఆత్మీయ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిలు మాట్లాడుతూ రంగశాయి రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పలువురు పేర్కొంటున్నారు. అదేవిధంగా రంగశాయి రెడ్డి తనయుడు వల్లభ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో హోదా దక్కుతుందని వారు హామీ ఇచ్చారు. ఈ మాటా వినగానే స్థానిక యువ నాయకులు....జై జానారెడ్డి....జై రంగశాయి రెడ్డి...జై జయవీర్ రెడ్డి...జై వల్లభ్ రెడ్డి.. జై కాంగ్రెస్ పార్టీ అంటూ కేకలు వేశారు. నివాళులర్పించిన వారిలో ఉమ్మడి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన చిన్న కొటిరెడ్డి,సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ లు, డీసీసీ కేతావత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , పాలేరు ఎమ్మెల్యే ,మాజీమంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి సోదరుడు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, నోముల భగత్ , మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి,డీసీసి అధ్యక్షుడు శంకర్ నాయక్ , రాంరెడ్డి.. మేరెడ్డి కేశవరెడ్డి,యడవల్లి వల్లభ్ రెడ్డి, సోదరులు విక్రం రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం,హలియ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,ముంగి శివమారయ్య, కోండాశ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్, నందికొండ రాజేశ్వరిమట్టారెడ్డి,మేరెడ్డి వెంకటరమణ, నూకల వెంకట్ రెడ్డి,కట్టెబోయిన అనిల్, పాండురంగయ్య, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.


## జంగాలగూడెంలో వైభవంగా మాతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**నిడమనూరు, ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండలంలోని గుంటిపల్లిగ్రామ పరిధిలోని జంగాలపల్లి గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం గ్రామస్థులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆహ్వానం మేరకు బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగా రెడ్డి హజరై ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. పాండు రంగా రెడ్డిని పూజలు ఆశీర్వదించగా గ్రామస్థులు శాలువా కప్పీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.





## నేడే కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం



**మఠంపల్లి ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి** నేడే కానుక మాత దేవాలయ 26వ వార్షికోత్సవం జరుగుతుందని విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ పసల తెలిపారు. మఠంపల్లి మండల కేంద్రంలోని గత 26 సంవత్సరాలుగా ఎస్సీ కాలనీలో నెలకొని ఉన్న కానుక మాత తల్లి కాలనీ వాసులకు తోడుగా ఉంటూ తమ సన్నిధికి వచ్చిన భక్తులందరిని చల్లగా దీవిస్తూ అందరి కోరికలు తీరుస్తున్న ఆ తల్లి పండుగను నేడు కొనియాడుచున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము లోక రక్షకుని అందించిన మరియ తల్లి మన బాధలను వ్యాధులను ఇతర సమస్యలను తమ కుమారుని మన కొరకు ప్రార్థించి మన అవసరాలను తీర్చి తల్లి కానుక మాత ఆ తల్లి దీవెనలు పొందుటకు ప్రతి ఒక్క క్రైస్తవ విశ్వాస భక్తులు దేవుని ఆశీస్సులు పొందడానికి రావాలని కోరారు. పూజా కార్యక్రమంలో ఉదయం 8:30 గంటలకు దివ్యబలి పూజా కార్యక్రమం ఫాదర్ మార్టిన్ పసుల ఆధ్వర్యంలో నిర్వహించబడునని మధ్యాహ్నం రెండు గంటలకు వత్తుల సమర్పణ సాయంత్రం నాలుగు గంటలకు గ్రామ పురవీధులలో కానుక మాత తేరు ప్రదక్షణ ఉంటుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి విచారణ గురువులు సిస్టర్స్ పాల్గొననున్నారు.

## ఒక్కవంతుల రామారావు మృతి బాధాకరం.

**-మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ.**



**మునగాల జనవరి 02 (ప్రజా జ్యోతి): –** మునగాల మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఒక్కవంతుల రామారావు అనారోగ్యంతో కోదాడలోని ఆయన కుమారుడైన ఒక్కవంతుల నాగార్జున ఇంటి వద్ద ఆదివారం మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మునగాల మండల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క వంతుల రామారావు ఉత్తమ ఉపాధ్యాయునిగా అనేకమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది వారినీ ప్రయోజకులను చేసినటువంటి వ్యక్తి రామారావు అని, వీరి కుటుంబం మొదటి నుండి వామపక్ష భావజాలానికి చెందిన కుటుంబముగా ఉంటూ ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరి అన్నగారైన ఒక్క వంతుల సూర్యం ప్రత్యక్షంగా పాల్గొన్నారని, రామారావు ఉపాధ్యాయ వృత్తిని చేసుకుంటూ కలల పట్ల అమితమైన ఉత్సాహంతో సామాజిక నాటకాలు అనేకం ప్రదర్శించారని ఆయన అన్నారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, కొక్కిరేణి మాజీ సర్పంచ్ ఒక్కవంతుల ప్రభాకర్ రావు, రిటైర్డ్ టీచర్ వేదం రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మఠంపల్లి ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఈశ్వర్ నాయక్ ఏర్పాటుచేసిన నూతన క్యాలెండర్ ను మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజి నాయక్ మరియు హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అమర్ నాథ్ రెడ్డి,యోహాన్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోడి ఉపేందర్ యాదవ్ శ్రీను నాయక్ బాలు నాయక్ భూక్యా కమల్ బాణోత్ కమల్ బానోత్ బూడ భానోతు కోట బనోత్ రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## పట్టణ పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### -క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు,సంఘం నాయకులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):**సూర్యాపేట పట్టణ పద్మశాలి సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మురళిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మిట్టకోల సతీష్,ఏలే ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి వెంకటేశ్వర్లు,కార్యదర్శి మిట్ట కోలా మధు,రవి,ఉమాకాంత్,కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాసర్ల వెంకయ్య మృతి బాధాకరం.

### –మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి.



**మునగాల ఫిబ్రవరి 02 (ప్రజా జ్యోతి): –**మునగాల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల వెంకయ్య అనారోగ్య కారణాలతో ఆదివారం మరణించారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి మూడు రంగుల జెండా కప్పి ఘనంగా నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను స్మరిస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈధరావు, సీనియర్ నాయకులు కాసర్ల శ్రీను (బోస్) బరాకతిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కాలే సామెల్, మండవ శ్రీనివాస్ (ఆర్.ఎం.పి), గంధం అంజయ్య ,చెక్క కిషోర్, వేట సైదారావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడుగా దేవులపల్లి జనార్ధనా చారి ఎన్నిక

**పాలక వీడు, ఫిబ్రవరి 2(ప్రజా జ్యోతి ):**



నేరేడుచర్ల, పాలకవీడు మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా దేవులపల్లి జనార్ధన చారి ఏకగ్రీవ ఎంపిక, ప్రధాన కార్యదర్శిగా వజ్రాల లింగాచారి , కోశాధికారిగా మదూరి కృష్ణమాచారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎలక్షన్ అధికారులు సురోజు సీతారాములు, ఆకారపు వెంకటేశ్వర్లు, తునికి పాటి జగన్నాధ చారి, కొత్తూరు వెంకటేశ్వర్లు, ఉరుమెళ్ళ రామ్మూర్తి, ఆధ్వర్యంలో ఎలక్షన్ నిర్వహించడం జరిగింది, అధ్యక్షుడిగా దేవులపల్లి జనార్ధన చారి ఒక్కరే నామినేషన్ వేయడం ఎలక్షన్ ఆఫీసర్లు ఎకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మట్టపల్లి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య,మాజీ అధ్యక్షులు దేవులపల్లి శంకరాచారి, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు లంకెలపల్లి శంకరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు ఉద్దోజ పోతులూరి చారి, సురోజు వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, తంగేళ్లపల్లి మట్టా చారి, నేమోజు శ్రీరాములు, సురోజు బ్రహ్మచారి, ఉపేంద్ర చారి, ఫాలోజు రామాచారి, జానకి రామయ్య,పవన్, శ్రీపాదపు శ్రీనివాస్ చారి, సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకత కోసం లబ్ధిదారుల ఫోటోల చిత్రీకరణ

### -ఐసిడిఎస్ పిఓ మమత

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 02,( ప్రజాజ్యోతి ): –** సమగ్ర మహిళా శిశు సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించేందుకు, అడ్డ దారుల్లో లబ్ది చేకూరకుండా రోజు వారిగా లబ్ధిదారులను కెమెరాతో చిత్రీకరిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి రేకల మమత తెలిపారు . నల్లగొండ జిల్లాలో 2,093 కేంద్రాల్లో సుమారు 8,543 మంది గర్భిణీలు, 8,391 మంది బాలింతలు 84,217 బాలబాలికలు లబ్ధి పొందుతున్నారు. మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టులో మిర్యాలగూడ మండలంలో 111 అంగన్వాడిలు, పట్టణంలో 100, దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని దామరచర్ల, ఆదివిదేవులపల్లి, వేములపల్లి, మాడుగులపల్లి, త్రిపురారం మండలాల్లో 250 అంగన్వాడిలున్నాయి. పోషణ అభియాన్ ట్రాకర్ ప్రారంభంలోనే ప్రభుత్వం ప్రత్యేక సిమ్ కార్డుతో స్మార్ట్ ఫోన్లు అంగన్వాడి టీచర్లకు అందజేసింది. అంగన్వాడి కేంద్రాలకు రోజు వచ్చే పిల్లలు, గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం, భోజనం, గుడ్లు, పాలు, బాలామృతం అందించిన అనంతరం అంగన్వాడి టీచర్లు వారి ఫొటోలు తీసి ఐసిడిఎస్ ప్రాజెక్టు శాఖాధికారుల వాట్స్ యాప్ కు క్రమం తప్పకుండా లోడ్ చేస్తూన్నారు. పిల్లలకు



అక్షరాభ్యాసంతో పాటు మెను ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం అందిస్తున్నారు. ముఖ కవళికలు తీసే కార్యక్రమం తమ ప్రాజెక్టు పరిధిలో పూర్తి స్థాయిలో జరుగుతుందని నిజమైన లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారనీ మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత వివరించారు.

# సుదీర్ఘకాలం సేవలో కొనసాగడం దేవుని కృప వల్లే సాధ్యం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 02(ప్రజాజ్యోతి):**సుధీర్గ కాలం పాటుగా దేవుని సేవలో కొనసాగడం దేవుని కృపవలె సాధ్యం అవుతుందని ఫాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మామిడి శ్యాంసన్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాపిష్టి చర్చికి పాస్టర్ గా సేవలందిస్తున్న రెవరెండ్ డాక్టర్ మామిడి ప్రభుదాస్ ఆదివారంతో 48 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను పాస్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మామిడి శ్యాంసన్ మాట్లాడారు పాస్టర్ గా దేవుని పరిచర్య సేవ చేయడం అంత సులభమైన పని కాదని నిరంతరం బైబిల్ పఠనం దేవుని ధ్యానం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మీసాల ప్రభుదాస్, డానియల్ సత్య ప్రకాష్, ప్రసన్న, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగూడూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

### -అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్

**అడ్డగూడూరు జనవరి 2(ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడు లింగయ్య యాదవ్ మాట్లాడుతూ.. మన దళిత ఎమ్మెల్యే మందుల సామెల్ అన్న తుంగతుర్తి నియోజకవర్గంలో 52,000 వేల పైన మెజార్టీతో గణ విజయం సాధించడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే సామెల్ కృషి ఫలితం గోదావరి నీళ్లు బిక్కెరువాగు లో వచ్చాయి. ఎన్నో గొప్ప కార్యక్రమలను చేశారు మానైయికుంట నుండి చౌల్లరామారం వరకు డబుల్ రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయి. అదే విదంగా అడ్డగూడూర్ నుండి కోటమర్తి వరకు బిటి రోడ్డు వేయడం జరిగింది. చెక్ డ్యామ్ లు వేయడం మూలాన వాగు లో నీళ్లు ఒక చెర్వు ల తల్పిస్తున్నాయి. వ్యవసాయం పండుగ ల కొనసాగుతుంది.ఎంతో మంది ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక భరోసా కల్పించారు అదే విదంగా మండలం లో ఐ టి ఐ కళాశాల సాంక్షన్ చేయించారు, దళిత ఎమెల్యే అని అక్కసు తో కొంత మంది దొంగ నాయకులు అభివృద్ధి కి ఆటంకం కలిగిస్తున్నారు ఇలాంటి వి సాహించిదే లేదు వారికి తగిన గుణపాఠం చెప్పి తీరుతాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే కొంతమంది లీడర్లు ఎమ్మెల్యేకి వ్యతిరేకంగా ప్రెస్ మీట్లు పెట్టడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ లో కొంతమంది దొంగ నాయకులె ఎమ్మెల్యే పై కాంగ్రెస్ పార్టీ పైన చెడ్డ పేరు తేవడానికి వెనకాడతలేరన్నారు.ఎమ్మెల్యే ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటున్నారన్నారు. ఫిబ్రవరి 3న మోత్కూర్ లో జరిగే సభకు ఎమ్మెల్యేకు గాని మండల పార్టీ నాయకులకు గాని ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కోప్పులు నిరంజన్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర



నాయకులు ఇటుకాల చిరంజీవి, బాలె%శీ%ల సైదులు,మోత్కూర్ మార్కెట్ కమిటీ బాలె%శీ%ల విద్యాసాగర్,మేకల పవన్, మహిళ అధ్యక్షురాలు, విజయమ్మ, అడ్డగూడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు సోమిరెడ్డి, వెల్దేవి గ్రామ శాఖ అధ్యక్షుడు మంటీపల్లి గంగయ్య,అజింపేట గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మగాని సైదులు, కొండంపేట గ్రామశాఖ అధ్యక్షుడు ఇటికాల సుధాకర్,కంచనపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు వెంకన్న,రేపాక గ్రామశాఖ అధ్యక్షుడు పరశురాములు, బొడ్డుగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్ము నాగరాజు, మానేకుంట గ్రామశాఖ అధ్యక్షుడు దేశబోయిన వీరయ్య,గట్టుసింగారం గ్రామశాఖ అధ్యక్షుడు మార్త ఆంజనేయులు, జానకిపురం గ్రామశాఖ అధ్యక్షుడు ననుబోతు సోమయ్య, చిన్నపడిశాల గ్రామశాఖ అధ్యక్షుడు తీగల జ్ఞానేందర్ రెడ్డి, కోటమర్తి గ్రామశాఖ అధ్యక్షుడు చిత్తలూరి సోమయ్య, చిర్రగూడూర్ గ్రామశాఖ అధ్యక్షుడు సోమనారి, గోవిందపురం గ్రామశాఖ అధ్యక్షుడు రవి,లక్ష్మీదేవికాల్వ ధర్మారం వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రీడలు అనేవి మానసిక ఉల్లాసం,ఆరోగ్యనికి దోహదపడతాయి

### యూత్ ఫర్ సేవ ఎన్జీవో వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకి క్రీడా పోటీలు

### ర్యాగింగ్ పై సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

### సి ఐ .కోటా కరుణాకర్

**నల్గొండ ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి)**యూత్ ఫర్ సేవ ఎన్జీవో వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతీక్ జూనియర్ కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ఎస్పీ ఆదేశాల మేరకు ముఖ్య అతిథిగా కోటా కరుణాకర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షీ టీమ్ %ఒ% ఉమెన్ పి.ఎస్ హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి మాట్లాడుతూ.. క్రీడలు అనేవి మానసిక ఉల్లాసం,ఆరోగ్య దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ వాడకం పట్ల కలిగే అనర్థాలను గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా ర్యాగింగ్ పై సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.



# పేదరికాన్ని కాదు..పేదల్ని నిర్మూలించే బడ్జెట్

## అర్.ఎస్.ఎస్ డైరెక్షన్‌లో అంబానీ, అదానీ తయారు చేసిన బడ్జెట్ ఈ బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలం.. కష్టజీవులకు వ్యతిరేకం రామన్నపేటలో , ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దగ్ధం



నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉంది. నాగపూర్‌లో ఉన్నటువంటి ఆర్. ఎస్. ఎస్ డైరెక్షన్ చేస్తే నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో చదివి వినిపించారు. ఇంత పెద్ద ఆరోపణ నేను ఎందుకు చేస్తున్నానంటే మన బడ్జెట్ గత బడ్జెట్‌తో పోలిస్తే..గతంలో 48 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టారు. ఏడు లక్షల కోట్ల రూపాయలకు సవరించారు. ఇప్పుడు 50 లక్షల కోట్ల రూపాయలంటే..గతంతో పోల్చుకుంటే..మన బడ్జెట్ సైజు ఐదు శాతం పెరిగింది. ప్రతి పద్దుకూ ఐదు శాతం కేటాయింపులు పెరిగితే..పోయిన సారి కేటాయింపులతో సమానంగా ఉంటుంది. నేను అంత బడ్జెట్ గురించి విశ్లేషణ చేయడంలేదు. ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతాల్లోని అసంఘటిత కార్మికులు, కార్మికులు, సామాజికంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలు, ఓబీసీలు, మహిళలు ఎలా ఉందనేది చూడాలి. వారిని అడ్రెస్ చేయకుండా ఎన్ని కేటాయింపులు చేసినా నిరుపయోగం. ఎంత గొప్ప పదాలు ఉపయోగించినా ప్రయోజనం లేదు. ఉపాధి హామీకి గత బడ్జెట్లో రూ. 86 వేల కోట్లు ఇచ్చారు. సవరించిన దాంట్లో 86 వేల కోట్లే..ఇప్పుడు కూడా 86 వేల కోట్ల రూపాయలే. ఐదు శాతం పెంచాలంటే సుమారు రూ. 90 వేల కోట్లు ఇవ్వాలి. ఉపాధి హామీ చట్టానికి కనీసం రూ. 2. 5 లక్షల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయి. కొనుగోలు శక్తి పెరుగుతుంది. బీజేపీ నాయకత్వంలో ఉన్న స్టాండింగ్ కమిటీ ఉపాధి హామీ పని దినాలను పెంచాలనీ, కేటాయింపులు పెంచాలనీ, రోజువారీ వేతనాన్ని పెంచాలని చెప్పింది. ఉపాధి హామీకి పెంచకుండా మీరు ఎలా అభివృద్ధిని చేయగలరు? ఎట్ట వికాస్ భారత దేశాన్ని తీర్చిదిద్దుతారు? ఎట్ట వలసలను నివారించగలుగుతారు? ఉపాధి హామీ అంటే ఏమిటి? మోడీకి ఉపాధి అంటే అంబానీ, అదానీ, కార్పొరేట్లకు ఉపాధి కల్పించడం. పేదరికాన్ని నిర్మూలిస్తామన్నారు. దాన్ని నిర్మూలించాలంటే ఏంచేయాలి? ఆహారభద్రతకు ఎక్కువ నిధులు కేటాయించాలి. 24 కోట్ల రేషన్ కార్డుల్లో 84 కోట్ల మంది ఆహార భద్రత మీద ఆధారపడి జీవిస్తున్నారు. గతంలో రూ. 2. 70 లక్షల కోట్లు ఇచ్చారు. మోడీ ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ..తగ్గిస్తూ..పోయినేడాది రూ. 2. 03 లక్షల కోట్లకు కుదించింది. సవరించిన అంచనాల్లో రూ. 1. 97 లక్షల కోట్లకు కుదించారు. ఇక అంతకంటే ఎక్కువ కేటాయించలేని మోడీ సర్కార్ చెప్పేసింది. ఇప్పుడు రూ. 2. 04 లక్షల కోట్లు ఇచ్చేస్తున్నాం అని ప్రకటించింది. ఇంకా పేదరికం లేని భారతాన్ని ఎలా సృష్టిస్తారు? అందుకే ఈ బడ్జెట్ పేదిరికాన్ని కాదు.. పేదల్ని నిర్మూలించే బడ్జెట్. భారతదేశంలో 65 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. పోయిన సంవత్సరం రూ. 2. 60 లక్షల కోట్లు కేటాయించింది. ఖర్చు పెట్టింది 1. 90 లక్షల కోట్ల రూపాయలే. అంటే, రూ. 75 వేల కోట్లను గ్రామాల అభివృద్ధికి ఇక ఖర్చు పెట్టలేమని పార్లమెంట్ సాక్షిగా మోడీ సర్కారు తెగించి చెప్పింది. ఏమనాలి ఈ ప్రభుత్వాన్ని మనం? దీన్ని గ్రామీణ ప్రభుత్వం అని ఎలా అంటాం? పజ్రల ప్రభుత్వం అనాలా? ఇది అంబానీ, అదానీ ప్రభుత్వం కాకపోతే ఇంకేమవుతుంది? మల్టీనేషనల్ కంపెనీల ప్రభుత్వం కాకపోతే ఏమవుతుంది? గ్రమీణాభివృద్ధికి రూ. 75 వేల కోట్లు తగ్గించడమేంటి? మానవుల వ్యాధులకు ప్రధాన కారణం తాగే నీళ్లు శుభ్రంగా లేకపోవడం, సరైన ఆహారం అందకపోవడమే కారణమని ఐక్యరాజ్యసమితి ఘోషిస్తున్నది. పోయిన సంవత్సరం జల జీవన్(రక్షిత తాగునీటి జలాల కోసం)కు రూ. 70 వేల కోట్లు కేటాయించి…దాన్ని రూ. 22 వేల కోట్లకు సవరించారు. 70 శాతం నిధులనే జలజీవన్ కు వాడారు. ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? మీకు మినరల్ వాటర్, ప్యూరిఫైడ్ వాటర్ వాటర్ వస్తాయని చెబుతున్నారు. కిన్లీ, బిస్లరీ, టాటా, పెప్సీ, కోకకోలా, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఎన్నో కంపెనీలు వచ్చాయి కాబట్టి శుభ్రమైన వాటర్‌ను మీరు కొనుక్కుని తాగండి..మేం డబ్బులను ఇవ్వబోం అని తేల్చి చెప్పింది. ఇప్పుడు గొప్పగా రూ. 65 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు గొప్పగా చెప్పింది. పోయినసారే ఖర్చు పెట్టలే..ఈసారి ఏం ఖర్చు పెడుతుంది? ఇంకా విచిత్రకరమైన, ఆందోళనకరమైన అంశాలేంటి అంటే..రైతులకు అత్యంత ముఖ్యమైనది యూరియా. పోయిన బడ్జెట్‌లో యూరియాకు రూ. 1. 19 లక్షల కోట్లు కేటాయించి రూ. 1. 18 లక్షల కోట్లను ఖర్చు చేసింది. ఇప్పుడు 1. 18 లక్షల కోట్ల రూపాయలనే ప్రకటించింది. వ్యవసాయానికి సరిగ్గా నిధులు ప్రకటిస్తే రైతు బతుకుతాడు. ఈ ప్రభుత్వానికి అది ఇష్టం లేదు. రైతులు బతికితే కంపెనీలు వ్యవసాయంలోకి రావు. జీడీపీలో రూ. 70 లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ రంగంపై అంబానీ, అదానీ లాంటి మల్టీనేషనల్ కంపెనీల దృష్టి పడింది. అందుకే ఫర్టిలైజర్లకు ఇచ్చే నిధులను పెంచలేదు. రైతులు దివాళా తీస్తే కార్పొరేట్లు వ్యవసాయాన్ని కబ్జా చేయడం సులువవుతందనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కనిపిస్తున్నది. అందుకే వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు తగ్గించిందనే విషయం తేటతెల్లం అవున్నది. మూడో అంశం..సామాజిక న్యాయం. ఎవరు కాదన్నా అవునన్నా మన దేశంలో కులం ఉంది. కుల వివక్ష ఉంది. మతముంది. మతపరమైన దాడులు జరుగుతున్నాయి. ఇవన్నీ నిర్మూలించాలనే విద్య, వైద్యరంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు రూ. 54 వేల కోట్లు కేటాయిస్తే…సిమెంట్, ఐరన్ రేటు పెరిగిన నేపథ్యంలో అవి సరిపోదని మేం గొడవ చేశాం. అయినా, సర్కారుకు పట్టలేదు. రూ. 32,426 కోట్లు అంటే దాదాపు 40 శాతం నిధులు కేటాయించిన దాంట్లో కత్తిరించి పడేసింది. ఇది అహంభావంతో కూడుకున్నది కాదా? అర్బన్ ప్రాంతానికి సంబంధించి రూ. 30 వేల కోట్లు ఇచ్చారు. ఖర్చు పెట్టింది రూ. 13,672 కోట్లు మాత్రమే. 60 శాతానికి పైగా నిధులు ఖర్చు పెట్టలేదు. కాగితాల్లో ఇప్పుడు ఇండ్లు కట్టుకునేందుకు రూ. 60 వేలు ఇస్తామంటున్నారు? ఏమనాలి ఈ ప్రభుత్వాన్ని? ఇండ్లు ఇవ్వలేని ప్రభుత్వం అనొద్దా? పోయిన సంవత్సరం ఆరోగ్య రంగానికి రూ. 89 వేల కోట్లు కేటాయించి రూ. 88 వేల కోట్లే ఖర్చు పెట్టారు. విద్యారంగానికి రూ. 1. 25 లక్షల కోట్లు కేటాయించి ఖర్చు పెట్టింది 1. 14 లక్షల కోట్ల రూపాయలే. అంటే సవరించిన దాంట్లో 8 శాతం తగ్గించింది. సోషల్ వెల్ఫేర్ పట్ల మరింత దుర్మార్గం వ్యవహరించింది. 70,80 జనాభా ఉంది. ఈనాటికీ అంటరాని తనం విలయతాండవం చేస్తున్నది. కులం పేరుతో వివాహాలు చేసుకుంటే చంపేస్తున్నారు. ఈ పరిస్థితిని ఎదురించే శక్తి రావాలంటే సామాజిక న్యాయం చేయడం కీలకం. పోయినసారి రూ. 52 వేల కోట్లు కేటాయించి..సవరణల్లో రూ. 46 వేల కోట్లకు తగ్గించారు. అంటే 18 శాతం తగ్గించారు. కేటాయింపుల్లో పేపర్ల మీద బాగా చూపి గ్రామీణ ప్రాంతాలకు, సంక్షేమ రంగాలకు, సామాన్య ప్రజానీకానికి సంబంధించిన నిధుల్లో కేంద్రం నిర్ధాక్షిణ్యంగా కోత పెడుతున్నది ముమ్మాటికీ నిజం.

రక్షణ శాఖకు పెంచింది. కార్పొరేట్లకు పన్నుల రాయితీ ఎక్కువగా ఇచ్చింది. కార్పొరేట్లకు సవరించిన అంశాల్లో పెంచుకుంటూ పోతున్నది. సామాజిక అంశాలకేమో తగ్గిస్తూ పోతున్నది. ప్రధానమంత్రి పేరుతో ఎస్సీ పిల్లలకు స్కాలర్ షిప్పులు ఇస్తున్నాం. పోయినసారి రూ. 6,050 కోట్లు కేటాయిస్తే సరిపోవని చెప్పాం. రూ. 4,500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. సవరించిన దాంట్లో 22 శాతం కోత పెట్టారు. ఎస్సీ, ఎస్టీ పిల్లలకు ఇది అన్యాయం చేయడం కాదా? ఆ పిల్లలు ఉన్నత చదువులు చదువొద్దనే కుట్ర దాని వెనుక ఉన్నట్టేగా? ఇది ఆధిపత్య కులాల బడ్జెట్ అని ఎందుకు అనొద్దు? ఇప్పుడు రూ. 7 వేల కోట్లు ఇస్తామని గొప్పలు చెప్పకుంటున్నరు. ఎస్టీ పిల్లలకు ఇచ్చింది రూ. 4,300 కోట్లు. సరిపోవని వాదించినా..ఖర్చు పెట్టింది రూ. 3,630 కోట్లే. సవరణ పేరుతో మోడీ సర్కారు కట్ చేస్తున్నదనే విషయం స్పష్టమవుతున్నది. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో 8 కోట్ల మంది మూడేండ్ల లోపు చిన్నారులున్నారు..కోటిమంది వరకు గర్భిణీలున్నారు. తల్లికి పౌష్టికాహారం అందిస్తే పుట్టే పిల్లలు ఆరోగ్యంగా పుడతారనే ఉద్దేశంతోనే అంగన్‌వాడీ కేంద్రాలను పెట్టారు. పోషక్–1, పోషక్–2 రెండింటింకీ బడ్జెట్‌లో కోత కోసి పడేశారు. గత బడ్జెట్‌లో వైబ్రెంట్ ఇండియా అనే పథకాన్ని పెట్టారు. రూ. 1,000 కోట్లు కేటాయించి రూ. 209 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. వైబ్రెంట్ ఇండియా అంటే ఇదేనా? ఇలా చెప్పుకుంటూ పోతే మౌలిక సౌకర్యాల కల్పన మీద దృష్టి సారించలేదు. విద్యావైద్య రంగాలను డబ్బులు పెంచలేదు. సామాజిక పెన్షన్లకు రూ. 9,300 కోట్లే కేటాయించారు. మూడేండ్లుగా దీన్ని పెంచలేదు. కేరళలో 60 లక్షల మంది పింఛన్ ఇస్తున్నారు. రాష్ట్రాలకు వాటా పెంచరా? మీరేమైనా భిక్ష వేస్తున్నారా? కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తానికి దుర్మార్గంగా అన్యాయం చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయేటప్పుడు కొన్ని హామీలు ఇచ్చారు. అమరావతి కోసం లోన్లు తెచ్చుకోవాలని చెప్పారు. పోలవరంలో కాంట్రాక్టర్లకు ఆగిపోయిన బిల్లులను గుర్తిస్తున్నారు తప్ప నిర్వాసితుల గురించి పట్టించుకోవడం లేదు. భూములు, ఉపాధి కోల్పోయిన గిరిజనుల గురించి మాట్లాడటం లేదు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఇవ్వాల్సిన దానికి నిధులేవి? తెలంగాణ ప్రాంతానికి ఒక ప్రాజెక్టు కూడా లేదు. వెనుకబడ్డ ప్రాంతాలకు నిధులు కేటాయిస్తామన్నారు. వాటికీ బడ్జెట్‌లో నిధులు చూపలేదు. నిర్మలాసీతామన్ తెలుగింటి కోడలు. ఆమె గురజాడ మాటల్ని ఉటంకిస్తూ ప్రసంగాన్ని ప్రారంభించారు. గురజాడగారు …తిండి కలిగితే కండ కలదోయ్..కండ కలిగిన వాడే మనుషోయ్…అన్నాడు. తిండేది? కండేది? ఆర్. ఎస్. ఎస్‌ను ఎట్ల ప్రసన్నం చేసుకోవాలి? అంబానీ, అదానీలను సంతృప్తి పరచాలా? ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ మల్టీ నేషనల్ కంపెనీల చేతుల్లో ఉన్నాయి. ఈ బడ్జెట్ పేదరికాన్ని నిర్మూలించేది కాదు.. పేదల్ని నిర్మూలించే బడ్జెట్. ఆకలి చావులను పెంచే బడ్జెట్. నిరుద్యోగాన్ని పెంచే బడ్జెట్. కొనుగోలు శక్తిని తగ్గించే బడ్జెట్. అసమానతలను పెంచే బడ్జెట్. వలసలను పెంచే బడ్జెట్. కార్పొరేట్లు తయారు చేస్తే ఆర్. ఎస్. ఎస్ డైరెక్షన్‌లో పార్లమెంట్ చదివిన బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ కేటాయింపులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఉద్యోగస్తులకు ఇన్‌కమ్ ట్యాక్స్ వేయబోమని గొప్పగా చెబుతున్నారు..దీనికి మేం వ్యతిరేకంగా కాదు. ఢిల్లీలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఎలాగైనా మచ్చిక చేసుకోవాలనే ఉద్దేశంతో చేసింది తప్ప మధ్యతరగతివారిపై ప్రేమ ఉండి కాదు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు ఎందుకు తీసుకురారు? అత్యంత దుర్మార్గమైన బడ్జెట్. మోడీ ప్రభుత్వం బరితెగించి కార్పొరేట్ల కోసం తీసుకొచ్చిన బడ్జెట్. మతోన్మాదం ద్వారా ప్రజల మధ్య చీలికలు తెచ్చే బడ్జెట్ ఇది. అందుకే ఈ రోజు దేశవ్యాప్తంగా బడ్జెట్ కాపీలను దహనం చేశాం. వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో వారం పాటు నిరసనలు చేపడతాం. 5న ఎస్‌కేఎమ్, కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో క్యాంపెయిన్ చేస్తున్నాం. రాజకీయాలకు అతీతంగా పోరాటాల్లోకి రండి. చంద్రబాబు కండ్లు తెరవాలి. పవన్‌కళ్యాణ్ తన యాక్షన్లను మానాలి. రేవంత్‌రెడ్డి మేల్కొవాలి. కనీసం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలైనా మేల్కొనకపోతే చరిత్ర క్షమించదు.

# నేటి నుంచి నామినేషన్ల ఘట్టం

(మొదటి పేజీ తరువాయి)

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి సోమవారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు నల్లగొండ జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించిన నోటిఫికేషన్ అధికారికంగా 3వ తేదీన వెలువడ నుంది. ఈ ఎన్నికలకు సంబంధించి నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలలోని 12 జిల్లాలు, 191 మండలాలు ఈ ఎమ్మెల్సీ స్థానం పరిధిలోకి రానుండగా పోటీ చేసే వారు నల్లగొండ కలెక్టరేట్ లో నామినేషన్లను సమర్పించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. కలెక్టరేట్ ఆవరణలో జిల్లా ఉన్నతాధికారులు, సిబ్బంది సేవలను ఇందు కోసం వినియోగించనున్నారు. నామినేషన్ పత్రాలతోపాటు ఇతర సూచనలందించేందుకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నారు. నామినేషన్ల కోసం హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. నల్గొండ కలెక్టరేట్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి… ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యవేక్షణలో పలువురికి బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ ప్రక్రియలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. నామినేషన్ల దాఖలు మొదలు పరిశీలన, ఉపసంహరణ వరకు అంచెలంచెలుగా చేపట్టే ప్రక్రియపై అధి కారులకు కలెక్టర్ తగు సూచనలు అందించారు. మరోవైపు పోటీలో ఉండే అభ్యర్థులు ప్రచారం సహా వాహన అనుమతులను సంబంధిత అధికారుల వద్ద తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

**తుది జాబితా సిద్ధం…**

ఈ నెల 27వ తేదీన జరగనున్న పోలింగ్ కు సంబంధించి ఓటరు తుది జాబితాను సిద్ధం చేశారు. గతేడాది డిసెంబరు 31వ తేదీ నాటికి ముసాయిదాను విడుదల చేయగా.. ఆ తరువాత జనవరి 31వ తేదీ వరకు కూడా కొత్త ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశా న్నిచ్చింది. దీంతో అప్పుడున్న ఓటర్ల సంఖ్యకు అదనంగా కొత్త ఓటర్లు వచ్చి చేరారు. దీంతో ఉపాధ్యాయు ఎమ్మెల్సీ స్థానానికి ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 10వ తేదీన ఓటర్ జాబితాను ప్రకటించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. డిసెంబరు 31 నాటికి ఉపాధ్యాయ ఓటర్లు 24905 మంది ఉండగా నెల రోజుల్లో కొత్తగా 700 నుండి 800 మంది కొత్త ఓటర్లు పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొత్తంగా ఈ ఎన్నికల్లో 32 నుండి 33 వేల మంది ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసే అవకాశ ముంది.

12 జిల్లాల పరిధిలో ఉన్న 200 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించేందుకు వీలుగా సిబ్బందికి తగిన శిక్షణ అందిస్తున్నారు. అన్ని జిల్లాల్లో కోడ్ అమలుతోపాటు అభ్యర్థుల ప్రచారాన్ని గమనించేందుకు పలు బృందాలను ఏర్పాటు చేస్తున్నారు.

**100 మీటర్ల దూరంలోనే…**

ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జలిగే పోలింగ్ కు సంబంధించి నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే కలెక్టరేట్ లోనికి అనుమతి ఉంది. వారితోపాటు మూడు కార్లను అనుమతించనున్నారు. నామినేషన్లను ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే తీసుకోనున్నారు. జనరల్ అభ్యర్థుల నామినేషన్ కు 10 వేల రూపాయలు, ఎస్సీ, ఎస్టీలకు 5 వేల రూపాయలను నిర్ణయించారు. అయితే శని, ఆదివారాలను మినహాయించి మిగతా రోజులలో సూచించిన సమయంలో నామినేషన్లను తీసుకోనున్నారు.

**7న నామినేషన్ వేయనున్న ఎమ్మెల్సీ…!**

ఉపాధ్యాయ, ఆధ్యాపక సంఘాలు బలపరిచిన, ప్రస్తుత ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఈనెల 7వ తేదీన నామినేషన్ వేయనున్నట్లు తెలిసింది. అయితే పిఆర్టియు తెలంగాణ నుండి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, టిటిజెఎసి రాష్ట్ర చైర్మన్ పూల రవీందర్, పిఆర్టియు నుండి శ్రీపాల్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు. కాగా గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతును కోరుతున్నారు.

# బైక్ దొంగ రిమాండ్




**నాగారం ఫిబ్రవరి 2 ప్రజా జ్యోతి.** బైక్ దొంగతనం చేసిన వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 9 2024 రోజున నాగారం గ్రమస్తుడు ఓర్సు అశోక్ తండ్రి వెంకన్న కు చెందిన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్ ను సూర్యాపేట కు చెందిన అబ్బగాని శ్రీమాన్ తండ్రి నాగరాజు వయస్సు ఇరువై సంవత్సరములు కులము ముదిరాజ్ అను వ్యక్తి బైక్ దొంగిలించినట్లు గుర్తించిన పోలీసులు బైక్ ను రికవరీ చేసుకొని నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేసి కోర్టు లో హాజరు పరిచి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.